# భవిష్యత్తు - పునరుజ్జీవనం

English title: *Local is Our Future: Steps to an Economics of Happiness* (book excerpt)

**Written by: Helena Norberg-Hodge – Founder & Director, Local Futures**
**Translated by: K. S. Ramesh & D. Jyothirmai**

ప్రాంతీయతే మానవజాతి భవిష్యత్తుకు మనుగడ. ఆ భవిష్యత్తు వైపు మానవాళి అడుగులు వేయడం ప్రారంభించడమే మనకు ఒక శుభవార్త. ప్రధానస్రవంతిలోని ప్రచార సాధనాలు ఉటంకించిన అనాగరికమైన " పెద్దదే ఉత్తమమైనది " అనే ఆర్ధిక కధనం, ఏదైతే కొన్ని శతబ్దాలుగా ఆధిపత్యాన్ని కొనసాగిస్తుందో, దానిని సవాలు చేసే ఒక సున్నితమైన, స్త్రీ స్వభావంగల, కలుపుగోలు దృష్టికోణం, పర్యావరణ మరియు మానవహితమైన కధనాన్ని ముందుకు తీసుకొచ్చి నిలుపుతుంది. ప్రజలు తమలో తమకి మరియు తమకి ప్రకృతికి మద్యన, ఉన్న సంబంధ భాంధవ్యలే మానవాళి సంతోషాలని వెలికి తీసే జలపాతంగా గుర్తించారు. నిజమైన అభివృద్దికి దోహద పడే స్ఫూర్తి దాయకమైన కార్యక్రమాలు ప్రతిరోజు క్రొత్తగా వెల్లువెత్తుతున్నాయి.

ఇదేసమయంలో, ప్రాధమిక స్దాయినుండి ఉన్నత విద్యారంగం వరకు, నిజమైన ఆర్ధికవ్యవస్థ సహజమైన ప్రకృతే, దీనిమీదే మానవాళి తమ అవసరాలన్నిటికీ ఆధారపడుతుంది అనే ఒక అవగాహన పెరుగుతున్నది. ఎప్పుడైతే మనము ఒక నిర్మాణాత్మకమైన మార్పుని ప్రస్తుత ఆర్ధికవ్యవస్దలో స్వాగతిస్తామో ఏకీకృతమైన ప్రపంచీకరణ మార్కెట్ వ్యవస్దకు దూరంగ జరిగి భిన్నమైన ప్రాంతీయ వ్యవస్థలను స్వాగతిస్తామొ, అప్పుడే ఈ భావన్ని ప్రతిబింబిచేలా మనుగడ సాగించగలుగుతాము. విషాదకరమైన రీతిలో మన రాజకీయ మరియు వ్యాపార నాయకలు ఈ విషయానికి మరియు ఇతర విషయాలకు సంబంధించిన వాస్తవాల పట్ల గుడ్డిగా వ్యవహరిస్తున్నారు. వాళ్ళూ మనలను ఒక తప్పుత్రోవలో నడపాలని చూస్తూ అక్కడ జీవసాంకేతిక రంగం ప్రపంచం మొత్తానికి ఆహారం అందించగలదని, అంతర్జాలవల ప్రాపంచిక సహాకరన్ని పెంపొందిచగలదని మరియు మరమనుషులు ప్రజలను శారీరక మరియు మానసిక శ్రమలనుండి విముక్తి చేయగలవని ప్రతిష్టించాలని తాపత్రయపడుతున్నారు. ఆధునిక ప్రాపంచిక వాణిజ్యయుగం మరియు బృహత్ సాంకేతికతకు ముందు మానవ జీవితం పశుప్రాయంగా కఠినంగా సాగిందని, ఇదీగాక నిరంతరం ఆర్ధికపరమైన అభివృద్ధితోనే

మనలను వత్తిడి చేసే సమస్యలు అన్నీ పరిష్కరింపబడతాయని నమ్ముతున్నారు. దీనికి తోడుగా, "డబ్బు అనే సాంకేతిక వ్యవస్థ ఏదోవిదంగా శూన్యంలో నుండి సంపదను సృష్టించగలదని నమ్ముతున్నారు

దీనికి తోడుగా, "డబ్బు అనే సాంకేతిక వ్యవస్థ ఏదోవిదంగా శూన్యంలో నుండి సంపదను సృష్టించగలదని నమ్ముతున్నారు. ఈ ఊహో కథనం, ప్రపంచ ఆర్ధికవ్యవస్థలో చాలా లోతుగా నాటుకుని ఉంది, ఈ వ్యవస్థ పదిలక్షల కోట్ల డాలర్ల అప్పుపైన నిర్మితమై అప్పునే కొనసాగిస్తుంది. మన నాయకుల్లో కొంతమంది, ఒక్కశాతం ప్రజలను సంపన్నులుగా చేస్తే అది ఏదో విధంగా పేదలకు లాభం చేకూరుస్తుందనే ఒప్పందాన్నే బలపరస్తున్నారు. ఏకపక్ష విధానాలు, జి.డి.పి., తలసరీ ఆదాయం, వినియోగవస్తువుల లభ్యత పెరుగుదలే వారి విధానాలు పనిచేయడాన్ని ధృకరిస్తున్నాయి అనెవారి వాదన, అదేగాక వాస్తవానికి ధనికులు ఇంకా ధనికులు అయ్యారు, అయితే అధికశాతం ప్రజలు తమ తమ కుటుంబాలకి గృహం, విద్య, వైద్య సౌకర్యాలు సమకూర్చడానికి అతి వేగంగాను మరియు అధికంగా శ్రమించవలసి వస్తుంది.

ఏమార్గమైతే సాంకేతిక అభివృద్ధితో, మనకిసమయాన్ని భద్రపరుస్తుంది అనుకున్నమొ అదే వ్యగంగా దానిని దోచేయడంలో విజయవంతమైంది. మనం అందరం మనకి లభిస్తున్న సాంకేతిక యొక్క వడికి అణుగుణంగా పని చెయ్యవలసి వస్తుంది. ఇది ప్రజలను మరింత వత్తిడికి గురిచేస్తుంది, మరియు మనిషికి తనతో తనకి ఉన్న సంబంధాన్ని మనిషికి మనిషికి మధ్య మనుషులకి ప్రకృతికి మధ్య ఉన్న సంబంధాలను బలీయంగా ప్రభావితం చేస్తుంది.

విడదీయిబడిన లేదా చెదిరిపోతున్న ఈ మానవ సంబంధాల గురించి, ఈ ఆర్ధిక వ్యవస్థ యొక్క పాత్రని ప్రశ్నంచడానికి బదులుగా ప్రజలు వారి జీవితాలను సరియైనరీతిలో నిర్వహించుకోలేక పోతున్నందుకు మరియు కావలసినంత సమయం కుటుంబంతోనూ స్నేహితులతోనూ గడపలేక పోతున్నందుకు తమని తామే నిందించుకుంటున్నారు. మనలని మనం దోషులుగా భావించుకోవడంతో పాటుగా, మనం చాలాసార్లు ఏకాకులుమనే భావనలో ఉండిపోతున్నాము, ఎందుకనగా మన సామజిక కలయికలు రానురాను పైకి మాత్రమే కనిపించే ఒక ప్రదర్శనా సంస్కృతిని

పెంపొందిస్తున్నాయి, నిలకడలేని డొల్ల లాంటి స్వభావం గల మన సామాజిక కలయికలలో ప్రేమ మరియు అంగీగారాలు పైకి కనిపించే పై పై మెరుగులైన చర్మశస్త్ర చికిత్స, రూపొందించిన దుస్తులు మరియు ముఖ పుస్తకముపై ఇష్టాల ద్వారానే ప్రకటితమవుతున్నాయి. వాస్తవానికి ఇవన్నీ ప్రామాణికమైన సంభంధాలకు చాలా పేద ప్రత్యమ్నాయాలు. ఇవి కేవలం నిరుత్సాహాన్ని, ఒంటరితనాన్ని మరియు ఆతృతను మాత్రమే తారాస్థాయిలో పెంపొందిస్తున్నాయి.

'అభివృద్ధి' అనే ఈ ఆదిపత్య కధనం ఈ మానసికమైన పర్యవసనాలను సంగ్రహించుకో లేక పోయింది. ప్రాముఖ్యమైన రీతిలో ఇది దూసుకొస్తున్న గందరగోళమైన పర్యావరణముప్పులను, అంతరించి పోతున్న జాతులను మరియు ప్రపంచవ్యాప్తంగా జీవావరణ వ్యవస్థను కూలొపోతువు కూడా మినహాయించేసింది. గ్రహించవలసిన సత్యము ఏంటంటే ప్రాధమికంగా ప్రాముఖ్యమైన రీతిలో ఇప్పటికి కొన్ని దశాబ్దాలుగా పరిస్థితులు వాస్తవానికి ఏడాదికేడాదికి దుర్భరంగా మారిపోతూవస్తున్నాయి.

ఇది అసలు ఎందుకు జరిగింది? గడచిన నలభై సంవత్సరాలలో ఈ ప్రపంచం పారిశ్రామిక విప్లవంకంటే చిరస్మరణీయమైన ఒక ప్రక్రియకులోనైంది - కాని మనలో చాలా మందికి దీని గురించి అణుమాత్రమైన అవగాహన మాత్రమే ఉంది.

ఈ ప్రక్రియే 'ఆర్ధికప్రపంచీకరణ' గా ప్రసిద్ధిచెందింది. ఇది స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలు ద్వారా విస్తారంగా నిర్మితమై ఉంది. స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాలు ఏవైతే ప్రపంచ బ్యాంకులను మరియు వ్యాపారాలను నియంత్రించకుండా స్వేచ్ఛగా వదలివేయడం ద్వారా విస్తారంగా నిర్మితమైన, ఇది, మానవ మరియు సహజవనరుల దోపిడిని విశేషంగా పెంపొందించింది. దీని ప్రభావలను ఏ సాంకేతిక చట్రం కూడా తగ్గించగలదని ఆశించలేము.

రాజకీయ క్షేత్రంలో ఏమి జరిగిందో గమనించండి. నామమాత్రపు ప్రజాస్వామికదేశాలు కూడా ఒక వరుసక్రమంలో తిరుగుభాటుదారి ప్రభుత్వాలవలే అధికారాన్ని ఎన్నుకోబడిన తమ ప్రభుత్వాల చేతిలోనుండి చేజార్చి అనియంత్రిత ప్రపంచ

ఆర్ధిక వ్యాపార లావాదేవి సంస్థల చేతిలో పెట్టాయి. అంతర్జాతీయ సంస్థలైన ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయద్రవ్యనిధి మరియు (కాప్- కాన్ఫరెన్స్ అఫ్ పార్టీస్) పర్యావరణ చర్చలు కూడా బహుళ జాతి సంస్థలు మరియు బ్యాంకులచే నడపబడే ఒక చట్టబద్ధమైన ప్రాపంచిక ప్రభుత్వమే అధికార కేంద్రాలుగా మారిపోయి - మొత్తంగా ప్రపంచ దేశ పౌరుల సంఘాల భాద్యతరాహిత్యంతో వ్యవహరిస్తున్నాయి. ఈ దారిలో వేసే ప్రతీ అడుగు మనలని సహజ ప్రకృతినుండి మరియు నిజమైన ప్రజాస్వామ్యం నుండి దూరంగా తీసుకుని వెళుతుంది. ఇది సామాజిక క్షేత్రాన్ని విచ్చిన్నం చేస్తూ వేర్పాటువాదం, భయం, వ్యసనం మరియు హింస అనే అంటురోగాలకు దారి తీస్తుంది.

చాలా భాగాలలో, ఈ విదమైన క్రమబద్ధమైన అనియంత్రత యొక్క అపారమైన ప్రాముఖ్యత పట్ల చాలా తక్కువగా అర్థం చేచుకోబడిఉంది. అటు ప్రభుత్వపరంగా కానీ, ఇటు క్రింది స్థాయిలో గానీ, ఈ విధానం ప్రాపంచిక దృక్పధంలో పరిశీలన చేయబడలేదు. పర్యావణవాదులు కూడా ప్రపంచీకరణ, ప్రపంచవ్యాపారల వలన అత్యధిక విడుదలకు దారి తీసిందనే అంశాన్ని నిర్లక్ష్యం చేశారు - ఈ విడుదలకు సంబందించిన లెక్కలు, ఏ దేశానికి సంబంధించిన కార్బన గణాంకాల లోనూ కనిపించడంలేదు.

మన సాముహిక అజ్ఞాన ప్రపంచంలో మనం చూస్తున్న ఈ విధ్వంసానికి (నాశనానికి) మనలో అనేక మంది మన ఆర్ధిక వ్యవస్థను కాకుండా మానవ స్వభావాన్ని లేదా అధిక జనాభాని నిందించడానికి దారితీసింది. ఇక్కడ నేను ప్రజలను అడుగుతున్నాను, "మనషులకు ఏమైంది మనం ఎందుకు ఇంత అత్యాశలో స్వార్ధపూరితంగా ఉన్నాము? "తరచుగా వాళ్ళు ఈ నిర్ధానణకు వస్తున్నారు, "మానవజాతి ఒక కాన్సర్ లా తయరైంది మనకి బహుళ జీవించే అర్హత లేదు".

ప్రపంచ ఆర్ధిక వ్యవస్థ బాగా పెద్దదిగా పెరగడం వలన, వాస్తవంలో ఏమి జరుగుతుందో చూడడానికి చాలా కష్టతరమయింది. మన ప్రాధిమిక అవసరాలకు మన కొనుగోళ్ళు, మన చెయ్యక ముందే అనేక సార్లు భుగ్రహంలో అనేక చోట్లకి చుట్టు చుట్టి

తిరిగి వచ్చి మనలను చేరుతున్నాయి; ఈ ఉత్పత్తులు అన్నీ ఒక మానయ పారిశ్రామిక పరిస్థితులలో తయారు చేయబడినాయలేదో; ఇదీ గాక టి ఉత్పత్తి విధానాలు పర్యావరణం మీద ఎలాంటి ప్రభావాన్ని చూపాయె  మనకి ఎలా తెలుస్తుంది? విద్యావేత్తలలో కూడా జ్ఞానం అనేది చాలా ప్రత్యేకింపబడిపోయినది.  అందువలన 'నిపుణులు' అనేవారు వారి వారి ప్రత్యేకపరిశోధనా రంగాలలో మినహా మిగతా రంగాలపట్ల చాలా తక్కువ అవగాహన కలిగి ఉంటున్నారు.  మరోవైపు వ్యాపారాత్మక (కార్పోరేట్) నిధులు, విధ్యార్థులను వ్యాపార పరిపాలన లేదా 'స్టె మ్'  సబ్జక్ట్స్ అయిన శ్రాస్త్రీయత, సాంకేతికత ఇంజనీరింగ్ మరియు గణితం వైపుగా మరలిస్తున్నారు - అయితే పరస్పరాధారిత విధానాలైన పర్యావరణ శాస్త్రం, మానయ శాస్త్రాలు మరియు అనుభవపూర్వక విజ్ఞాన శాస్త్రాలు వెనుకకు నెట్టి వేయబడుతున్నాయి.

భారి సంస్థలు మరియు ప్రసారమాధ్యమం మిశ్రమంగా పనిచేస్తూ, అధిక సంపదను అధికారాన్ని సమకూర్చుకుని, ప్రభుత్వాల విధానాలను మరియు విద్యావిధానాలను తమ అవసరాలకు అనుగుణంగా మలచడంతో పాటు ప్రజాభిప్రాయాలను  మరియు మేధావుల ఉపన్యాసాలను సహితం అదేరీతలో రూపుదిద్దుతున్నాయి.  లక్షిత పెట్టుబడి లేదా వ్యాపారాత్మక నిధులు పర్యావరణ ఉద్యమాలను సహితం ప్రభావితం చేసిన విధానాలను ఏలాగు మనం 11వ అధ్యాయంలో లోతుగా అన్వేషించామో, వ్యాపారాత్మక సంస్థలు ప్రాపంచిక పర్యావరణ ఉద్యామాలకు కార్యక్రమపట్టీలను ఆవిధంగా కుదిర్చి ఉంచి, ప్రభుత్వేతర సంస్థలు మరియు జాతియదేశాలు వాటి యొక్క దృష్టిని ప్రాధమిక రాజకీయ మార్పు నుంచి మరలించి, వ్యాపార ఆధారిత పరిష్కారాలైన  పచ్చవినమయత్వం, నైతిక పెట్టుబడి మరియు కార్బన్ వ్యాపారం లాంటి సూడొ (ఊహజనిత) పరిష్కారాల ద్వారా వ్యాపారాత్మక సంస్థల అధికారాన్ని సవాలు చేయలేనివిధంగా నిలబెడుతున్నారు.

ప్రపంచీకరణ, పూర్తి స్థాయిలో ఉన్న ఈ కాలంలో, 'ఆర్థిక' అంటే ఏమిటనేది ఒక 'అసంబద్ధ' పదంగా మారిపోయింది.  ఐరోపా నుండి చేపలు ఆసియాకి ఎగిరిపోయి అక్కడ వాటి ముళ్ళు తీయబడిన తరువాత మరలా తిరిగి అమ్మబడడానికి ఐరోపాకి ఎగిరివస్తున్నాయి. వందల వేల టన్నుల గడ్డి కరువుపూరితమైన దక్షణ కాలిఫోర్నియాలోని

నీటి పారుదల కలిగిన భూమిలో పండించబడి చైనాకి సముద్రమార్గంలో ఎగుమతి చేయబడుతుంది. ఇటీవల ఇంగ్లాండు, ఆస్ట్రేలియా 20 టన్నుల తాగునీటిని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ పిచ్చి వ్యాపారాల యొక్క ఉదాహరణలు దూరప్రాంతలలోనే కాకుండా, ప్రపంచవ్యాపారం మన చుట్టుప్రక్కల ఎలా కొనసాగుతుందో దానికి కూడా చిహ్నాలుగా ఉన్నాయి.

అయినా, చాలా కొంతమంది మాత్రమే ఈ పై విషయం గురించి అవగాహన కలిగిఉన్నారు. బదులుగా, ఇరుకైన తగ్గింపు వాదము, ఒక ప్రాపంచిక సాంకేతిక ఆశావాద కథనాన్ని సాధ్యపరిచి, మానవాళి భవితవ్య చర్చలపై ఆధిపత్యాన్ని కొనసాగిస్తుంది. నెటిఫ్లిక్స్ నుండి టెడ్ చర్చలు వరకు, వాషింగ్టన్ డి.సి. నుండి సిలికాన్ వ్యాలి వరకు ఉన్నత సాంకేతికత అనే ఒక విరివిగా వాడబడినపదమైన పూర్తి ప్రాపంచిక అంతర్ గోళమైన ఒక సమాజమే మన జాతి గమ్యం అనే బాకా కొనసాగుతుంది.

ఈ భవిష్యత్తు ఎలా కనిపిస్తుంది? గూగుల్ యొక్క రేకర్జ్ ల్ తెలియపరుస్తునాడు ఏమనంటే, మనకి మన ఆహారము ఏ ఒన్- నియంత్రిత నిలువుభవంతుల నుండి వస్తుందని మరియు పరిశోధానానాళికలో సృష్టించిన మాంసమును కలిగి ఉంటుందని. తెస్లాకు చెంది ఎలోనమస్క్ అభిప్రాయం ప్రకారం మార్స్ పైన ఒక నగరాన్ని కట్టడమే మానవ జాతి జీవితాన్ని గరిష్ఠీకరించడానికి ఒక ముఖ్యమైన అంశం, అయితే ముప్పది పౌరల సారంగాలు అధిక సాంద్రతగల నగరాలలో భూమి పైన రద్దీనుండి మనలను విడుదల చేసాయి. గోల్డమాన్ శాక్స్ వివరణ ప్రకారం రోజువారి వస్తువులు డిజిటలైజేషం, "యంత్రాల మద్య అంతర్జాలవలలు ఏర్పాటు, మరియు అంతర్జాలవలలు, ఏవైతే ఒక కొత్త పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి దారితీస్తాయో, ఏవైతే అధిక ఉత్పాదకతకు, మంచి, ఇంధన సామర్థ్యం మరియు అత్యధిక లాభదాయకతను ఏర్పాటు చేస్తాయో అవే మన భవిష్యత్తు.

ఈ రకమైన ఆలోచనలు దార్శనికత మరియు ధైర్యము కలిగినవిగా కొనియాడబడుతున్నాయి, కాని అవి అతి సాధారణమైన ఆధిపత్య పోకడలైన, నూతన వలస విస్తరణ, పట్టణీకరణ మరియు వినియోగవస్తువులు - అవికూడా అత్యధిక ఫ్యాన్సీ

పనిముట్ల వాడకాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. దీనిని ప్రతిష్ఠ చేస్తున్నాయి ఇవి మనకు తెలియజేయనవి ఏంటంటే.. ప్రతీస్థాయిలోను, ఈ వ్యవస్థ చాలా సమృద్ధియైన సహజ వనరు అయిన - మానవ శక్తి మరియు పరిశ్రమను వ్యర్థమైన కుప్పగా కుమ్మరిస్తున్నాయనేది. ఇదే సమయంలో, మన పన్నులు, మన ఇంధన వినిమయం మరియు - సహజ వనరుల వినిమయాన్ని నాటకీయరీతిలో అధికం చేస్తున్నాయి. ఏక కాలంలో మనము ఒకవ్యవస్థ, ఏదైతే సాముహిక నిరుద్యోగం పేదరికం మరియు కాలుష్యాన్ని పెంపొందిస్తుందో దానిని సృష్టిస్తున్నాం

ఈ వ్యవస్థ అధికశాతం ప్రజల యొక్క చిత్తాన్ని తెలియపరచట్లేదు; దీనికి విరుద్ధంగా, మనమంతా క్రియా శీలంగా దీని గురించి మాట్లాడం నుండి మినహాయించబడుతున్నాము. కాని నేను మంచి అబ్బాయిలు చెడు అబ్బయిలు అనే కధనమే కచ్చితమైనది అని కూడా నమ్మను. ప్రజలు ఉద్దేశపూర్వకంగానే వ్యాపారాత్మక మోనోకల్చర్ చాలా చిన్న భాగం (ప్రపంచజనభాలో) - బహుశ ప్రపంచవ్యాప్తంగా10,000 వ్యక్తులకంటే తక్కువే, కానీ వాళ్ళు ఒక నైరూప్య ఆర్ధిక నమూనాలు మరియు సూచికలు పట్లమైమరచిపోయి చాలా సార్లు వారి యొక్క గుడ్డి నిర్ణయాలు ప్రపంచాన్ని నిజంగా ఎలా ప్రభావితం చేస్తున్నాయో గ్రహించలేకపోతున్నారు.

ఒక విధంగా, ఈవ్యవస్థ మనందర్ని చిక్కుకుపోయాలా చేసింది, పెద్ద కార్పురేషన్లు మరియు బ్యాంకుల సి.ఇ.ఒలు సహితం నిరాధారవిపణులలో తమ యొక్క స్వల్పకాలిక లాభాలు మరియు అభివృద్ధి లక్ష్యాలను కొనసాగిస్తున్నారు; - ఇవి అన్నీ అధికారవత్తిడితో వారి ఉద్యోగాలను పోగుట్టుకో కుండా, వారి వాటాదారులు జారిపోకుండా అగ్రగామిగా నిలపడానికి ప్రయత్నిస్తున్నాయి. కాబట్టి, అధికారం చాలయించే ఇందులోని కొంతమంది వ్యక్తులను మాత్రమే పరస్పరం మర్చడం కాకుండ, మొత్తం వ్యవస్థనే పరిగణలోకి తీసుకొని మార్చవలసివస్తుంది.

కాని ప్రారంభంలో నేను చెప్పినట్లుగా ప్రపంచం ఈ దిశలో మాత్రమే నడిపింపబడడంలేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు సంఘాల మధ్య లోతైన బంధాలను మరియు ప్రకృతి సంబంధాలు ఏవైతే మన మనుగడకోసం ఉధ్భవించాయో వాటికోసం

అర్థులు చూస్తున్నారు. క్రింది నుండి పైవరకు వీరంత ఒక ప్రాథమిక మైన దిశలో మార్పుకోసం నెట్టుకొస్తున్నారు. వీరి యొక్క దార్శనికత కొంతమంది బిలియనీర్ల్ హైటెక్ గిమ్మిక్స్ కలిసి డబ్బు కూడబెట్టు కొవడమే లక్ష్యంగా కాకుండా; ఒక లోతైన అనుభవం, ఏదైతే మనిషిగా ఉండడం అంటే ఎంటో తెలియచెపుంతుందొ దాని నుంచి ఉద్భవించింది.

క్రిందిస్థాయిలో ప్రతి ఖండంలోనూ ప్రజలు వారి విభిన్న మైన సంస్కృతులలో నుండి సామాజిక ఏకత్వాన్ని తిరిగి కూర్చుకొవడానికి మరియు, భూమి మరియు దాని పర్యావరణ వ్యవస్థలతో తిరిగి అనుసంధానించుకోవడానికి కలిసిమెలిసి ముందుకు సాగుతున్నారు. వారు సంపన్నమైన స్థానిక ఆర్థిక వ్యవస్థలు మరియు, తరతరాల కమ్యూనిటీస్ కలసి ఒక అర్థవంతమైన ఉత్పాదక పనిని నిర్మిస్తున్నారు. సంఘతోటలనుండి రైతు మార్కెట్ల వరకు, ప్రత్యామ్నాయ అభ్యసన స్థలాలనుండి స్థానిక వ్యాపార సంబంధాలు మరియు సహకార సంఘాలు - వీటన్నటికీ సహజంగా ఉన్నదేటంటే, స్థలాధారిత సంబంధాల పునరుద్దరణే, ఒక శాశ్వతమైన అంతర్లీనమైన మానవకోరిక ప్రేమ భాంధవ్యాల ప్రతిబింబమే.

ఈ స్థానికీరణ కార్యక్రమాలు, మానవ స్వభావము ఒక సమస్యకాదు - దీనికి వ్యతిరేకంగా, అమానవీయ సాంకేతిక, ఆర్థిక ఏక సంస్కృతి స్థాయి ఏదైతే, మన కోరికలు మరియు అవసరాలను అతి చొరవతో మార్చివేస్తుందో అదే నిజమైన సమస్య అని ధృడంగా తెలియజేస్తున్నాయి. ఈ అవగాహన ప్రజలు మానవస్థాయి నిర్మాణాలతో తిరిగి పరిచయం పెంచుకొంటే ఏమిజరుగుతుందో అని పరిశీలిస్తే బలోపేతం అవుతుంది; నేను ఖైదీలు పరివర్తనం చెందడం, త్రోవతప్పినయువకులు ఒక అర్థాన్ని ఉద్దేశాన్ని తెలుసుకోవడం, మాంద్యం నయం అవడం మరియు సాంఘిక, జాతిపరమైన మరియు తరాలలో విభేదాలకి వారధులు ఏర్పడడం చూశాను.

చాలా సంధర్భాలలో ఈ చొరవలు ప్రపంచాన్ని మార్చాలనే ఒక కోరికతోగాక కేవలం ఇంగితజ్ఞానం వలనే చిగురిస్తున్నాయి. కానీ ఇవన్నీ కలిపి కార్పోరేట్ క్రమానికి

ఒక శక్తివంతమైన సవాళ్ళును తీసుకొస్తు ఏప్పుడూ లేనివిధంగా ఒక భిన్నమైన భవిష్యత్ దర్శనాన్ని వెల్లడిచేస్తున్నాయి.

నా సంస్ధ మరియు నేను చాలా అదృష్టవంతమైన, చాలా అరుదైనఒక స్ధితిలో ఉన్నాము, మేము కొత్త స్తానికీకరణ పధకాలకు సంబంధించిన వార్తలు ప్రతీవారము ప్రపంచం నలుమూలలనుండి అందుకుంటున్నాము కానీ, ఎలాగైతే చాలామంది ప్రపంచీకరణ గురించి సరిగా తెలియకుండా ఉన్నారో, అలాగే వడిగా వృద్ధిచెందుతున్న స్ధానికీకరణ పధకాల గురించి కూడా చాలా ఎక్కువ అజ్ఞానంలో ఉన్నారు. ఈ ప్రయత్నాలలో ప్రత్యక్షంగా చేరి ఉన్నావాళ్ళు సైతం మిగతా వారి నుండి వేరు చేయబడినవారుగాను, వారు ప్రస్తుత పరిస్ధితులకు ఎదురీతున్నామనే భావనలో ఉన్నారు.

కానీ వెనుకుక అడుగువేసి ఒక్కసారి పెద్ద చిత్రం వైపు చూసినట్లైతే ప్రజల అధికారం ఏమి సాధించిందో చూసి ప్రతి ఒక్కరూ ఆశ్యర్యపోతారు. పెద్ద ప్రాపంచిక సంస్ధలకు ఇచ్చినమద్దతు, ప్రభుత్వం నుండి పుష్కలంగా అందిన రాయితీలు మరియు కార్పొరేట్ మీడియాకు పన్ను బ్రేకులు, విద్యాసంస్ధలకు నిధులకేటాయింపులో పక్షపాతాల మధ్య ఈ ప్రత్యామ్నాయ స్ధానికీకరణ ఫలదీకృత కొనసాగింపు సంఘం యొక్క ఆధికారానికి ఒకసాక్ష్యం ఒక ప్రేరణకు, ఒక పట్టుదలకు మరియు ఒక బలానికి ప్రజలు ఒక్కటిగా చేరి ఏదైతే సృష్టిస్తారో, ఆశావాద మార్పుకు ఇది సాక్ష్యం. చాలా మంది వ్యక్తులు, సముదాయాలు పెద్ద నెటవర్కు ప్రత్యేకించి కొత్త ఆర్ధిక వ్యవస్ధకు సంబంధించి ఏకమవుతున్నాయి - ఇవి మన సంస్ధలపైన వ్యాపారత్మక సంస్ధల గట్టి పట్టును సడలిస్తున్నాయి. ఇందువలన మనం దైహిక మద్దతును వికేంద్రీకరించిన ఆర్ధిక వ్యవస్ధలవైపు మరిలించవచ్చు. ఈ విధమైన బదిలిలు,. ఇంకా భిన్నమైన, ఇంకా బలోపేతమైన, ఇంకా కీలకమైన సంఘాలు మరియు ప్రజాస్వామ్యాలు ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడడానికి సహయ పడతాయి.

ఈ ఉద్భవిస్తున్న ఉద్యమాలు సాంప్రాదాయ బద్దమైన ఎడమ - కుడిల ద్వందత్వాన్ని అధికమింపచేస్తాయి. ఇది వివిద్ధ మానవ విలువలను తొడ్పాటుచేసుకుంటూ పెంపొందడానికి కలలు కంటూ ఏక కాలంలో సంస్కృతిని ప్రకృతిలో తిరిగి అంతస్ధాపన చేయడం గురించి. సమాజాలు/సంఘాలు వాటి యొక్క ప్రాధమిక అవసరాల కొసం

దూరంలో ఉన్న లెక్కలో లేని ఏకస్వామ్యాలు; ఏవైతే ఎక్కువ మొత్తంలో యాంత్రికమైన ఏక సాంస్కృతిక వ్యవస్థలు ఉత్పత్తి చేస్తున్నాయో వాటినుండి అనుకూలమైన స్థానిక మరియు నిపుణుల ఉత్పత్తుల వైపు వాటి స్థానిక అవసరాల కొరకు కదులుతున్నాయి. ఇక్కడ నిజమైన అవసరాలపై ఉద్ఘాటన ఉంది, మార్కెట్టు సృష్టించిన కృత్రిమమైన కోరికలు మరియు ప్రకటనదారుల వినిమయత్వం అనే కొలిమిలో ఇంధనం నింపే ప్రయత్నాలు మరియు అంతంలేని అభివృద్ధి మీద కాదు.

స్థానికీకరణ అంటే, అత్యంత అనిశ్చితమైన దోపిడీతో నిండిన బుడగల వంటి ఊహగానాలు మరియు అప్పు నుండి బయటకు రావడమే, మరియు నిజమైన ఆర్థిక వ్యవస్థకు వెనుదిరగడం - మనకు వేరొకరితోనూ, సహజ ప్రపంచంతో సమన్వయం కలిగించు కోవడం లెక్కించలేనన్ని టన్నుల కొద్ది పరిపూర్ణంగా తిన్నగా ఉన్న క్యారెట్స్ కోసం డిమాండ్ చేస్తూ మిగతావాటిని, ఏవైతే బేల్ లో సరితూగవో వాటిని వదిలి వేయడం. కంటే స్థానిక విపణులకు, వివిద రకాలైన ఉత్పత్తులు అవసరం, కాబట్టి ఇవి విభిన్నమైన పర్యావరణ ఉత్పత్తులకు ప్రోత్సహకాలు సృష్టించాలి. దీని అర్థం, ఎక్కువ ఆహారం చాలా తక్కువ యంత్రాలు మరియు రసాయనాలతో, చాలా చేతులు భూమి మీద కాబట్టి, చాలా అర్ధవంతమైన ఉపాధి. దీని అర్థం నాటకీయంగా తగ్గిన సి.ఒ విడుదల, ప్లాస్టిక్ ప్యాకేజీల అవసరం లేదు, జీవవైవిధ్యానికి చాలా స్థలం అడువులలో, ఎక్కువ సంపద స్థానిక సంఘాల మధ్యేతిరగడం, చాలా ముఖాముఖి సంభాషణలు మరియు వృద్ధి చెందుతున్న సంస్కృతులు న్యాయమైన అన్యోన్యతతో స్థాపించబడడమే. దీనినే నేను స్థానికీకరణ యొక్క పరిష్కార గుణకార ప్రభావం అని పిలుస్తున్నాను, మరియు ~~ఈ~~ నమూన మన ఆహర వ్యవస్థ పరిధిదాటి విస్తరించింది. సంభందంలేని మరియు అతిగా ప్రత్యేకింపబడిన ప్రపంచీకరణలోని ఏకీకృతి, సంస్కృత్ గృహవసతి అభివృద్ది, దిగుమతి చేసుకోబడిన ఉక్కుతో ప్లాస్టిక్ మరియు కాంక్రీటులతో కట్టబడడం నేను చూశాను, అయితే మన ప్రదేశంలో ఉన్న ఒక్ చెట్లు ద్వంశం చేయబడి చెక్కముక్కలుగా మార్చబడుతున్నాయి. దీనికి విదుద్దంగా, నిర్మాణాత్మకంగా దూరాలను తగ్గించడమంటే అర్థం ఒక ఎకరాకు ఎక్కువ కన్నులు మరియు లభ్యమవుతున్న వనరులను మరింత వినూత్నామైన పద్దతులలో వాడుకోవడమ్. ఇది అత్యంత ఆదర్శప్రాయంగా వినిపించవచ్చుగానీ. మనము అత్యంత కేంద్రీకృతమైన,

స్వయంచాలక వ్యవస్థల మీద ఆధారపడడాన్ని ఆరోగ్యపరిరక్షణ మరియు విద్యారంగాలలో వెనక్కి తీసుకున్నట్లైతే, మనం డాక్టరు-రోగి మరియు విధ్యార్ధి-ఉపాధ్యాయుడు నిష్పత్తిని మళ్ళీ సమతౌల్యపరిచి, తద్వారా వ్యక్తిగత అవసరాలు మరియు సామర్ధ్యాలకు స్థలం సమ కూర్చగలము.

నిరుద్యోగితలేని ఒక ప్రపంచాన్ని పరిగణలోనికి తీసుకోవడ పూర్తిగా సమంజసమే సూపర్ మార్కెట్ అలమరాల్లో ఉన్న ప్రతి ధరపట్టి ఎంతనిజమో ప్రస్తుత కాలంలో నిరుద్యోగిత అనేది, 'సామర్ధ్యం' అనే కేంద్రీకృత లబ్ధిని తయారు చేసే ఒక మంత్రంతో తయారు చేయబడుతున్న ఒక రాజకీయ నిర్ణయం. రాజకీయ వామపక్షాలు మరియు సామ్రాజ్యవాదులు ఇరువురు 'పెద్దదే ఉత్తమమైనది' అనే సిద్ధాంతాన్ని తీసుకొని వచ్చారు. కావున పౌరులకు మరొక నిజమైన ప్రత్యామ్నాయం లేకుండా పోయింది.

మనము మానవ స్థాయి ఆర్ధిక వ్యవస్థని బలపరచినప్పుడు, నిర్ణయాలు తీసుకోవడమనేది దానంతట అదే రూపాంతరం చెందుతుంది. ఇవి మనము ప్రభావితం చేయగలిగేంత చిన్నగా ఉంటాయి, కానీ మనలని మనము ఒక సంభందాలను వలలో పొందుపరుచుకంటాము, అది మన చర్చలు మరియు దృక్పధాలను లోతుగా తెలియపరుస్తుంది. సంఘము మరియు స్థానిక పర్యావరణ వ్యవస్థలో మన ప్రభవాల వలన పెంపోందిన ప్రత్యక్షత ఉత్పత్తి మరియు వినియోగదారులమధ్య ఒక అనుభవ పూర్వక అవగాహనకు దారితీస్తుంది, ఇది మనం మరింత సాధికారత పొందడానికి తోడ్పడుతుంది. మరింత మార్పుని తీసుకువస్తూ మరియు మనం మన చుట్టూ ఉన్న జీవ సంక్లిష్టత వలన తగ్గింపుతనానికి అలవాటు పడేల చేస్తుంది.

ఒక ప్రాధమిక స్థాయిలో, ~~ఈ~~ స్థానికీకరణ, నిరంతరం రూపొందుతున్న, మార్పు చెందుతున్న విశ్వంలోని ప్రకృతిని మనము అభినందించడానికి అనుమతిస్తుంది. లేబుల్ పై అధారపడి జీవించడం, ప్రపంచాన్ని పదాల ద్వారా చూడడం, నిర్దేశించబడిన భావనలు మరియు సంఖ్యలతో బ్రతకడానికి బదులుగా - మనము ప్రతివ్యక్తీ, జంతువు మరియు మొక్క చాలా ప్రత్యేకమైనది అని, మరియు క్షణక్షణానికి మార్పు చెందుతునే ఒక అవగాహన పొందుతాము.